నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com  అక్షరనిజం నగరనిజం  తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 334 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 21 శుక్రవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# పురుగుమందుల పిచికారిలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

- రైతులకు అవగాహన సదస్సు







నారాయణపేట, ఫిబ్రవరి 20, ( నగర నిజం ): ట్రాక్టర్ బ్రాండ్ వారి ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంట పొలాల్లో పురుగు మందులు పిచికారి సమయంలో రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం ఎంతో శ్రేయస్కరమని ఐ.ఐ.ఎల్ ( ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ ) మరకల్ సేల్స్ ఆఫీసర్ షేక్ శాలు అన్నారు. నారాయణపేట జిల్లాలో మరికల్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో ప్రోడక్ట్ స్టీవర్షిప్ డే కార్యక్రమంలో భాగంగా బుధవారం "ట్రాక్టర్ బ్రాండ్ వారి ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ " ఆధ్వర్యంలో పురుగుమందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ కంపెనీ సేల్స్ ఆఫీసర్ శాలు గారు రైతులకు పలు సూచనలు చేశారు. పురుగు మందులు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కుకి కళ్ళకు రక్షణగా కవచాలు తప్పనిసరిగా ధరించాలన్నారు. ఆ సమయంలో నీరు త్రాగడం,ఏవైనా ఆహారాలు తినడం, గుట్కాలు నమలడం,పొగ త్రాగడం, చేతివేళ్లతో కళ్లను నలపడం వంటివి చేయకూడదన్నారు. స్ప్రేయర్ లోని ఫిల్టర్లను,నాజిల్లను, పైపులను తరచుగా శుభ్రపరచుకోవాలని పేర్కొన్నారు. నాజిల్ లో చెత్త చేరినప్పుడు నోటితో ఊదడం చేయవద్దన్నారు.పిచికారి చేసిన వెంటనే సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ధరించిన దుస్తులను, కవచాలను ఉతికి ఆరబెట్టుకోవాలని సూచించారు. మందులు పిచికారి చేసేటప్పుడు విష ప్రభావానికి గురైన వ్యక్తులను లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని వైద్యశాలకు వెళ్లి తగిన చికిత్స పొందటం మంచిదని సలహా ఇచ్చారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కొన్ని సందర్భాల్లో ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది. అందువలన తగు జాగ్రత్తలను పాటించాలని పిచికారి చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని శాలు రైతన్నలను కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ శరత్ బాబు మరియు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఐ.ఐ.ఎల్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ షేక్ శాలు, సేల్స్ ట్రైనీ పి మొగిలయ్య,రైతులు:సత్యశిలా రెడ్డి,బాలరాజు,తిమ్మన్న,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం సభను విజయవంతం చేయాలి

- మరికల్ నుండి పేటకు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి
- నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి



నారాయణపేట,ఫిబ్రవరి 20, ( నగర నిజం ): ఈనెల 21న నారాయణపేట పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి, అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమానికి నారాయణపేట జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించే బహిరంగ సభ ను విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మర్కెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభ కు మరికల్ మండల కేంద్రం నుండి నారాయణపేట జిల్లా కేంద్రం వరకు భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి బైక్ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పి.సత్యన్న, జి గోవర్ధన్, పి.రామకృష్ణారెడ్డి, రాఘవేంద్ర కురుమయ్య సోమిరెడ్డి సత్యనారాయణ శ్రీనివాసులు, జాకీర్, మొగులయ్య తదితరులు పాల్గొన్నార

## ఛత్రపతిశివాజీ జయంతి వేడుకలలోపాల్గొన్న పిట్టల నరేష్ ముదిరాజ్





మేడిపల్లి, ఫిబ్రవరి,20, (నగరనిజం): చిల్కానగర్ శివాజీసేనప్రతినిధుల అద్వర్యంలోఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా హాజరు అయిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించబడిన పేరు ఛత్రపతి శివాజీ. ఈ పేరు వింటే భారతావని పులకించి పోతుందని మొగులులదాడినుంచి హిందూ మతాన్ని హిందూ ధర్మన్ని హిందూ సంస్కృతిని రక్షించిన ఘనత ఆ మరాఠా యోదుడికే దక్కుతుందని ఛత్రపతి శివాజీనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివాజీ సేన ప్రతినిధులతో పాటు బిఆర్ఎస్ పార్టీ యువజననాయకులు కిరణ్, మేకల జీవన్, కల్వలసంతోష్‌పొట్ట వినోద్, సీత రాజు యాదవ్, బొబ్బల నవీన్ రెడ్డి,యాసరరేని నరేష్, ప్రజాపతి పత్తిపాకశంకర్ తదిరులుపాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఘనంగా 14వ వార్షికోత్సవం





పెద్ద అంబర్పేట్/నగరనిజం: అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాములలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో రామగిరి గుట్టపై శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రుల వారి ఆలయ 14వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌సీఏస్ డైరెక్టర్, పసుమాముల మాజీ సర్పంచ్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ స్వప్న చిరంజీవి ,మాజీ చైర్మెన్ పండగుల జయ శ్రీ రాజు ,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





# శ్రీ శ్రీ శ్రీ లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి

- రూ.7.50 కోట్లతో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం
- నెల రోజుల్లో ఆర్టీఏ కార్యాలయాన్ని షిఫ్ట్ చేయండి
- స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి





నారాయణపేట,ఫిబ్రవరి 20, ( నగర నిజం ):నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారు లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. నారాయణపేట జిల్లా రోడ్డు రవాణ సంస్థ నూతన కార్యలయా భవన సముదాయాన్ని రూ.7.50 కోట్లతో త్వరలోనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి గారు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని లోకాయపల్లి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం చేపట్టే ప్రభుత్వ 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. యాద్గీర్ రోడ్‌లోని ఆర్టీఓ కార్యాలయాన్ని నెల రోజుల్లో ఇక్కడికి సిఫ్ట్ చేయాలని ఆర్టీఏ మేఘా గాంధీకి ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం నెల రోజుల్లో ట్రాక్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తాత్కాలిక షెడ్యూల్ ఏర్పాటు చేసి సేవలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. త్వరలోనే టెండర్లు పూర్తి అయి పనులు వేగవంతంగా అవుతాయన్నారు. ఆర్టీఏ కార్యాలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. అ పక్కనే ఉన్న స్థలం పై ఎమ్మెల్యే అరా తీశారు. బైరంకొండ శివారు వరకు ప్రభుత్వ భూములు దాదాపు 92 ఎకరాల వరకు ఉంటాయని ఎక్లాస్‌పూర్ వాసులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. గతంలో ఇక్కడే 50 ఎకరాలు సైనిక్‌స్కూల్ కోసం ప్రతిపాదనలు పంపించారని, రెండు ఎకరాలు ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి భూము కెటాయించేందుకు గ్రామ పంచాయితీలో తీర్మాణాలు చేసినట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆ గ్రామస్థులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి, ఆర్టీఏ జిల్లా మెంబర్ పోషల్ రాజేశ్‌కుమార్, జిల్లా మత్స్యసహకార సంఘం అద్యక్షులు కాంతుకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ చారీ, రాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# గ్యాంగ్ హనుమంతుకి ఘన సన్మానం





నారాయణపేట, ఫిబ్రవరి,20,(నగరనిజం):నారాయణ పేట జిల్లాలోని దామరగిద్ద మండలకేంద్రంలో జాతీయ మాలల ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతుని కిసాన్ జాగృతి వికాస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింలు మరియు మాజీ జడ్పీటీసీ భర్త రాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్యాంగ్ హన్మంతు మాట్లాడుతూ... మాలలు అంత ఐక్యంగా ఉండాలని మరియు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు



నారాయణపేట,ఫిబ్రవరి 20,( నగర నిజం):నారాయణపేట జిల్లాలో రేపు జరగబోయే ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను పర్యవేక్షించిన స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి పర్ణిక రెడ్డి గారు, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు, అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ గారు, షాద్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు మరియు ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా మీడియాతో మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ, నారాయణపేట జిల్లా కేంద్రంలో రేపు పలు అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించడానికి విచ్చేయనున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డి గార్లు మరియు జిల్లా ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన డీసీసీ కార్యదర్శి పరమేష్

- ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నేత పరమేష్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం పరమేష్ తోపాటు శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసంలో ప్రకాష్ గౌడ్ ను కలుసుకున్న పరమేష్ ,సంజయ్ యాదవ్ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పరమేష్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శిగా శివకుమార్



మొయినాబాద్,20,(నగరనిజం):శాలివాహన(కుమ్మరి) సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కుమ్మరి శివకుమార్ నియమితుల య్యారు.మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి శివకుమార్ తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు రాష్ట్ర సంఘం సభ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని సంఘం సభ్యులను అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే ఫలాలు అందరికి చేకురే విధం గా కృషి చేస్తానని శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాగోల్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా పాదపూజ ఫ్యామిలీ బ్లూ మహోత్సవం

- విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, వినయం, విధేయతలను అలవర్చుకోవడం అవసరము- ఏజీఎం టి. సతీష్
- తల్లిదండ్రుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ, వారి పట్ల గౌరవభావంతో ప్రవర్తించాలి- ప్రిన్సిపాల్ జి.టి. గోదాదేవి



నాగోల్, ఫిబ్రవరి 20 (నగర నిజం): నాగోల్ శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం భారతీయ సంస్కృతిని సంప్రదాయలను ప్రతిబింబించే విధంగా ఘనంగా పాదపూజ ఫ్యామిలీ బ్లూ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దిల్‌సుఖ్ నగర్ జోన్ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం టి. సతీష్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ కామేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజీఎం పి. సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాలను అలవర్చుకున్నప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలు, వినయం, విధేయతను పెంపొందించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. బాల్యంలోనే మంచి గుణాలను అలవర్చుకోవడం ఎంతగానో అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న తల్లిదండ్రులను అభినందిస్తూ, విద్యార్థులకు దీవెనలు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.టి. గోదాదేవి మాట్లాడుతూ... నేటితరం విద్యార్థులు పూర్వతరం నుంచి మంచి గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రుల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండాలని విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం టి. సతీష్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రిన్సిపాల్ జి.టి. గోదాదేవి, డీన్ చైతన్య, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ సురేఖ, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# అంతర్‌రాష్ట్ర మాదక ద్రవ్య రవాణా ముఠా అరెస్ట్ 300 కిలోల గంజాయి స్వాధీనం







రాచకొండ, ఫిబ్రవరి 20 (నగరనిజం) : రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో మహేశ్వరం ప్రత్యేక ఆపరేషన్ బృందం, అబ్దుల్లాపూర్ మేట్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో అంతర్‌రాష్ట్ర మాదక ద్రవ్య రవాణా ముఠా బస్టింగ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదనంగా బొలెరో కంటైనర్ వాహనం, మొబైల్ ఫోన్ సహా మొత్తం రూ. 1.05 కోట్ల విలువైన ఆస్తులను పోలీసులు పట్టుకున్నారు. అరెస్టైన నిందితుడు అహ్మద్ గులాబ్ షేక్ (56 సంవత్సరాలు), మహారాష్ట్రలోని పుణే నగరానికి చెందిన డ్రైవర్. పరారీలో ఉన్న నిందితుడు బుజ్జి బాబు, విశాఖపట్నం ప్రాంతానికి చెందిన గంజాయి సరఫరాదారు. పోలీసుల వివరాల ప్రకారం, అహ్మద్ గులాబ్ షేక్ మాదక ద్రవ్య వ్యాపారులతో కలసి గంజాయి రవాణా చేస్తున్నాడు. మహారాష్ట్రలోని పుణేకు చెందిన మాదక ద్రవ్య వ్యాపారులు వైభవ్, దేవాల ద్వారా అతనికి పరిచయం ఏర్పడింది. అధిక మొత్తంలో డబ్బు ఆశించి, విశాఖపట్నం నుంచి గంజాయి సేకరించి, పుణేకు రవాణా చేసేందుకు అంగీకరించాడు. ఫిబ్రవరి 20 అర్ధరాత్రి 1:30 గంటల ప్రాంతంలో, గోప్య సమాచారం మేరకు మహేశ్వరం ప్రత్యేక ఆపరేషన్ బృందం, అబ్దుల్లాపూర్ మేట్ పోలీసులు రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలోని జాతీయ రహదారి 65 వద్ద బొలెరో కంటైనర్‌ను అడ్డుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా, దానిలో 300 కిలోల గంజాయి (138 పొట్లాలు) లభించాయి. వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసి, పంచనామా ప్రక్రియ ద్వారా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అరెస్టైన నిందితుడిని న్యాయమూర్తి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడిని రాచకొండ పోలీసు కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఎం. షకీర్ హుస్సేన్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా చేపట్టారు.






# మోర్తాడ్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- బీజేపీ అభ్యర్థి విజయానికి కార్యకర్తల కృత నిశ్చయం



మోర్తాడ్, బాల్కొండ నియోజకవర్గం ,ఫిబ్రవరి ,20 (నగర నిజం): మోర్తాడ్ మండలంలో పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తూ, బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్-అదిలాబాద్-మెదక్-నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డి చిన్నమైల్‌కు మొదటి ప్రాధాన్య ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించడం ద్వారా పట్టభద్రులకు మరింత మద్దతుగా నిలిచేలా ప్రణాళికలు అమలు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల అధ్యక్షుడు నరేష్, బి.యన్. రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, కాంతారావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి సహా అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎన్నికల వ్యూహంపై చర్చించి, బీజేపీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నేలకొండపల్లిలో విషాదం



**ఖమ్మం : ఫిబ్రవరి 20, (నగర నిజం ప్రతినిధి) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు గంటా నరేష్ సాగర్ కాల్వలో పడి మృతి.డిగ్రీ కాలేజ్ సమీపంలోని మినీ హైడల్ పవర్ ప్రాజెక్టు వద్ద లభ్యమైన మృతదేహం మృతికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.**

# శంషాబాద్‌లో ఇష్టారాజ్యంగా రోడ్ల తవ్వకాలు.. నిద్రావస్థలో అధికారులు

- శంషాబాద్ మున్సిపాలిటీలో మూన్నాళ్ళ ముచ్చటగా మారుతున్న సీసీ రోడ్ల నిర్మాణం





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20(నగరనిజం ప్రతినిధి):రాజుల సొమ్ము రాళ్లపాలు.... ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు అంటే ఇదే కాబోలు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణం మూన్నాళ్ళ ముచ్చటగా మారుతోంది. పది కాలాలపాటు పటిష్టంగా ఉండాలని కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న సీసీ రోడ్లు కొద్దిపాటి వర్షానికి కొట్టుకుపోయేలా తయారవుతున్నాయి. మరోవైపు అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకొని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల్లో ప్రజలు తమ ఇష్టారాజ్యంగా సీసీ రోడ్లను తవ్వి పారేస్తున్నారు. దీంతో ప్రజాధనం సీసీ రోడ్లల్లో కొట్టుకుపోతోంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఏ కాలనీలో చూసినా బీటీ రోడ్లకు బదులు శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. బీటీ రోడ్ల నిర్మాణం చేపడితే కొద్దిపాటి వర్షానికి అవి కొట్టుకుపోయే అవకాశాలుంటాయి. ఈ నేపథ్యంలో పది కాలాలపాటు పటిష్టంగా ఉండేలా సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ఎక్కడైనా సరే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలంటే ముందుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించిన పైప్లైన్ పనులను పూర్తి చేశాకనే సీసీ రోడ్ల నిర్మాణం చేపడతారు. అయితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన వారం 15 రోజులకే ఎక్కడపడితే అక్కడ... ఎవరు పడితే వారు ఇష్టారాజ్యంగా సీసీ రోడ్లను తవ్వేస్తున్నారు. నిర్దిష్ట ప్రణాళికతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ప్రజలు అంతా "మా ఇష్టం" అన్న చందంగా రోడ్లను తవ్వేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎక్కడైనా రోడ్లను తోవ్వాలంటే సంబంధిత అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. కానీ అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు ఇవేమే పట్టించుకోవడం లేదు. తమ అవసరాల కోసం అంతా మా ఇష్టం అంటూ ఎక్కడపడితే అక్కడ సీసీ రోడ్లను తవ్వేస్తున్నారు. సీసీ రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్న జనం సిమెంట్, కాంక్రీట్ తో తవ్విన రోడ్డుకు మరమ్మత్తు చేయకుండా గాలికి వదిలేస్తున్నారు. దీంతో రోడ్లు గుంతల మయమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న సీసీ రోడ్ల పరిస్థితి మూన్నాళ్ళ ముచ్చటగా మారుతోంది. ఫలితం కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతోంది. మరోవైపు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుండడంతో పలుచోట్ల కొద్దిపాటి వర్షానికే రోడ్లు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంటోంది. ఇష్టా రాజ్యాంగా రోడ్లను తవ్వేస్తున్న వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోతుండడంతో జనం ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతి లేకుండా సీసీ రోడ్లను తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# త్రివేణి సంఘమానికి క్యూ కడుగుతున్న తెలుగు జనం


- ప్రయాగ్ రాజ్ బాట పట్టిన సెలబ్రిటీలు
- శంషాబాద్,హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాల నుండి మహా కుంభమేళాకు భారీగా తరలి వెళ్తున్న భక్త జనం
- విమానాలు, రైలు మార్గాలతో పాటు రోడ్డు మార్గాన ప్రయాగ్ రాజ్ బాటపడుతున్న జనం













రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర రాజధానితో పాటు శివారు ప్రాంతాల నుండి జనం త్రివేణి సంఘమానికి క్యూ కడుతున్నారు. మంత్రులు... మాజీ మంత్రుల నుండి మొదలుకొని సెలబ్రిటీల వరకు అంతా త్రివేణి సంఘంలో మునిగి పాప ప్రక్షాళన చేసుకోవాలని పరితపిస్తున్నారు. కుటుంబ సమేతంగా కొందరు....స్నేహితులతో కలిసి మరికొందరు వ్యయ ప్రయాసాలకు ఓర్చి మహా కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. 140 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ప్రజల్లో ఆధ్యాత్మికతను వెల్లి విరిసేలా చేసింది. గుండెల నిండా భక్తి భావాన్ని నింపుకుంటున్న జనం.... చలో కుంభమేళాకు అంటూ త్రివేణి సంఘమానికి తరలి వెళ్తున్నారు. నేల ఈనిందా అన్నట్లు గా కోట్లాదిమంది భక్త జనం మహా కుంభమేళా కోసం ప్రయాగ్ రాజ్ బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల నుండి సైతం జనం భారీగా కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. విమానాల్లో, రైలు మార్గాల్లోనే కాకుండా సొంత వాహనాల్లో రోడ్డు మార్గాన చలో ప్రయాగ్ రాజ్ అంటూ ఆధ్యాత్మిక యాత్ర చేపడుతున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే ప్రయాగ్ రాజ్ చేరుకొని త్రివేణి సంఘంలో మునిగి పాప ప్రక్షాళన చేసుకోవాలని జనం భావిస్తున్నారు. త్రివేణి సంఘంలో స్నానాలు ఆచరించాక అక్కడి నుండి పవిత్ర పుణ్యక్షేత్రాలైన కాశీ తో పాటు అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకుని తరిస్తున్నారు. శంషాబాద్,రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో ఇంటికొకరు అన్న చందంగా ఈసారి జనం మహాకుంభమేళాకు తరలి వెళ్లడం విశేషం.



# మార్చి 8న జాతీయ లోకాదలత్

- చిన్నచిన్న తగాదాల కేసుల పరిష్కారానికి సువర్ణ అవకాశం
- మోటార్ వెహికల్, చెక్ బౌన్స్ కేసులు రాజీ పడేలా పోలీసుల సహకరించాలి
- పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో మార్చి 8న జాతీయ లోకాదలత్ ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వికారాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల లోగాల పోలీస్ అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యము లో నిర్వహించారు. వచ్చేనెల అనగా మార్చ్ 8 వ తేదీన నిర్వహించే జాతీయ లోకాద లత్ లో రాజిపడదగ్గ కేసులను చిన్నచిన్న తాగదాల కేసులు మోటార్ వెకియిల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు రాజిపడేలా పోలీసులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా న్యాయమూర్తి చంద్రకిషోర్. జిల్లా న్యాయసేవ సెక్రటరీ డీబి శీతల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి యం వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ పిపిలు దిపారాని అన్వేష్ సింగ్ సమీనా బేగం.వికారాబాద్ జిల్లా అబ్ కారి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి డీస్పీ శ్రీనివాస్ రెడ్డి మోమిణపేట అరవింద్ .మరియు సంబంధిత పోలీసులు మరియు కోర్ట్ అధికారులు పాలుగోన్నారు.

# టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు

- కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 నగరనిజం :శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్,సైన్స్ కామర్స్ డిగ్రీ కాలేజ్ లో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి బి.ఎస్.సి,బి.కాం, బి.ఎస్.సి (మైక్రోబయాలజీ) విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ కామర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జె.మందారిక, టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత కోర్సులకు ఎంపికైనందుకు బానోత్ కుమార్, మహ్మద్ అష్వాక్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ కామర్స్ కాలేజ్ కామర్స్ విభాగాధిపతి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలుజిసాధించవచ్చన్నారు.కార్యక్రమంలో లెక్చరర్ బి. శ్రీనివాస్ చిర్గులపల్లి, నరేష్, వెంకటమ్మ, వైష్ణవి శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్, సైన్స్ కామర్స్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలకు హాజరైన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 20,(నగర నిజం ప్రతినిధి )ఖమ్మం నగరం 5వ డివిజన్ యూపీహెచ్ కాలని లోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తి తో గోర్ బంజారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం సమాజ మార్పు కోసం నవసమాజ నిర్మాణం కోసం విద్య వైద్యం పశుపోషణ స్థిరనివాసం తండా రాజ్యం కులకట్టుబాట్లు స్త్రీలను గౌరవించడం ఇతరులకు సహాయం చేయడం గోర్ భోలి గోర్ దుస్తువులను కాపాడాలని విజ్ఞానాన్ని వెతకాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భోదించాడని వారు నిర్దేచించిన మార్గంలో రాష్ట్రము లోని గోర్ బంజారాలంతా ఐక్యమై రాబోవు తరాలకు మంచి మార్గాన్ని భవిష్యత్ ను చూపుతూ మన కాళ్ళ పై మనం నిలబడేలా సహకారం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న బానోత్ కిషన్ నాయక్ ను తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షులు మరియు రాజకుమార్ లను అభినందిస్తు కొనియాడారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న గోర్ బంజారా మరియు బహుజన నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# యువజన కాంగ్రెస్ నాయకులు బేతంపూడి మధు ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 20,(నగర నిజం ప్రతినిధి): ఖమ్మం రూరల్ మండలం ఏం వెంకటాయపాలెం కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బేతంపూడి మధు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై పరాలసిస్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఏం వెంకటాయపాలెం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారికి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి ఖమ్మం రూరల్ మండల నాయకులు నాగండ్ల.ఉపేందర్ పాపిట్ల శ్రీను గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రాజ్ కుమార్,వెంకటేశ్వర్లు,యుగంధర్సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# "నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతానికి రెండు రాష్ట్రస్థాయి పురస్కారాలు




హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ )ఈతరం భారతమ్ క్రియేషన్స్ సమర్పించిన "నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతానికి రెండు రాష్ట్రస్థాయి పురస్కారాలు లభించాయి. లెక్కల మల్లారెడ్డి ఉత్తమ గీత రచయితగా, దేవత సుధాకర్ ఉత్తమ గాయకుడిగా ఎంపికైనట్లు ప్రముఖ సేవా సంస్థ" అస్తిత్వం " ఒక ప్రకటనలో తెలియజేసింది. రాష్ట్రస్థాయిలో అందించే ఈ పురస్కార కార్యక్రమం హైదరాబాదులోని రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఫిబ్రవరి 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరగనుందని సంస్థ వ్యవస్థాపకులు చింతలూరి మంజులా గౌర్ తెలిపారు.

# తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు అడుక్కునే దుస్థితి

- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యం
- ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయం
- కరీంనగర్ లో అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం





కరీంనగర్ ఫిబ్రవరి 20 (నగరనిజం) : తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇయాళ జీతభత్యాలు, సమస్యల పరిష్కారం కోసం అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. డీఏలు, పెండింగ్ బిల్లులతోపాటు జీపీఎఫ్ దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఉద్యోగులుసహా ఏ ఒక్కవర్గమూ సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వంలోనూ లుకలుకలు మొదలయ్యాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు అసమ్మతి పేరుతో రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యమన్నారు. ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు.బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య కు మద్దతుగా నిర్వహించిన అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏమన్నారంటే...మీరంతా తప్పకుండా 'చావా' సినిమాను చూడాలి. కుహానా లౌకిక వాదుల నుండి సమాజాన్ని కాపాడటంతోపాటు నిజమైన చరిత్రను ప్రజలకు తెలియజేయాలంటే ఇట్లాంటి సినిమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోదీ ప్రభుత్వం ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, పూలె, సావర్కర్ వంటి యోధులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని భావిస్తుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తుపాకీలు పట్టుకుని నక్సల్స్ గా తయారు చేసేలా విద్యా వ్యవస్థను తయారు చేయాలని చూస్తోంది. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.తెలంగాణలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఒక రికార్డు చరిత్ర పుటల్లో నమోదై ఉంది. అదేంటో తెలుసా....? ప్రపంచంలో ఏ ఉద్యోగి, ఏ టీచర్, ఏ ఉద్యోగ సంఘమైనా వాళ్లకు రావాల్సిన హక్కుల గురించే కొట్లాడుతుంటయ్.... కానీ మీరు మాత్రం ఉద్యోగాలను, జీతాలను, జీవితాలను ఫణంగా పెట్టి 'స్వరాష్ట్ర సాధన' కోసం కొట్లాడిర్రు. 42 రోజులపాటు సకల జనుల సమ్మె చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నరు. తెలంగాణ సాధనలో రాజకీయ పార్టీల పాత్ర ఎంత ఉందో... ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర అంతకంటే ఎక్కువే ఉందన్నారు. మరి మీరు ఇంత త్యాగం చేసి...తెగించి కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే మీకేం ఒరిగిందే?... కష్టాలు, కన్నీళ్లు, బాధలు తప్ప.. తెలంగాణ సాధించుకున్నందుకు సంబురపడాలో... ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యూటీ బిల్స్ కోసం అడుక్కునే పరిస్థితి వచ్చిందని బాధపడాలో తెలియడం లేదు. మీ పరిస్థితి ఎట్లుందంటే... సముద్రాన్ని ఈది వచ్చినోడు... మురికి గుంటల పడి చచ్చినట్లుంది. రాష్ట్రం కోసం తెగించి కొట్లాడినోళ్లు... ఇయాళ జీతభత్యాలు, బదిలీలు, ప్రమోషన్లు, జీపీఎఫ్ పైసల కోసం అడుక్కోవాల్సిన దుస్థితి వచ్చే.... కేసీఆర్ పాలనలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. చివరకు జీతాలు కూడా ఇయ్యకుండా నానా గోస పెట్టిండు. జీతాలడిగేందుకు వెళ్లిన సంఘాలను బెదిరించిండు. సమ్మె చేస్తే సస్పెండ్ చేస్తానని, 3 నెలలకోసారి జీతాలిస్తానని చెప్పిండు. నేను వార్నింగ్ ఇస్తే... జీతాలిచ్చిండు. మీ సమస్యల కోసం కొట్లాడింది మేము. కానీ కాంగ్రెస్ కు ఓటేస్తే మీ సమస్యలేమైనా తీరినయా అని ప్రశ్నించారు. పీఆర్సీ లేదు. 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యిర్రు. కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగులకు డీఏలిస్తుంటే.... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ ఊసే ఎత్తకపాయే. 4 డీఏలు పెండింగ్ లో పెట్టింది. ఆఖరికి మీ జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఇయాళ పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. ఈ పైసల కోసం నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా కనికరం చూపకపాయే...కేసీఆర్ ప్రభుత్వం ఇట్లనే పైసల్లేవని ఉద్యోగుల వయో పరిమితిని 58 నుండి 61కి పెంచిండు. అయినా 61 ఏళ్లు నిండినోళ్లు గత ఏడాది(2024లో) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే... ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే...ఇదేందని అడిగితే పైసల్లేవంటున్నరు. కేబినెట్ లోని నలుగురు మంత్రులకు సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ అవుతున్నయ్. 15 శాతం కమీషన్ ఇస్తే కాంట్రాక్టర్ల బిల్లులు కూడా చెల్లిస్తున్నరు. కానీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా సతాయిస్తున్నరు. మీరు రిటైర్డ్ అయితే బెన్ ఫిట్స్ ఇయ్యక మిమ్ముల్ని మీ కుటుంబాలను నడిబజార్ల పడేసిండన్నారు. ఆ పైసలొస్తే పిల్లల పెళ్లిళ్లు చేయొచ్చని ఆశపడ్డ ఉద్యోగులు ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నా పట్టించుకోవడం లేదు.మీకోసం పోరాటాలు చేసింది బీజేపీ. మీ హక్కుల కోసం తపస్ తప్ప ఇప్పుడున్న ఏ సంఘమూ ముందుకు రాకుంటే... మీ కోసం తెగించి కొట్లాడింది బీజేపీ. మీ జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసింది బీజేపీ. మీ బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించింది బీజేపీ. 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే... మేమున్నాం భయపడకండి. కాషాయ జెండా మీకు అండగా ఉందని భరోసా ఇచ్చి తెగించి కొట్లాడి రక్తం చిందించింది బీజేపీ. లాఠీదెబ్బలు పడుతున్నా... మా ఆఫీస్ పై గ్యాస్ కట్టర్లతో దాడి చేసి అద్దాలు పగలగొట్టినా, రంపంతో కోసినా... పగిలిన అద్దాలు కుచ్చుకుని జలజల రక్తం ఏరులై పారుతున్నా, కాళ్లు చేతులు విరిగినా, బరబరా గుంజుకుపోయి జైల్లో వేసినా అదరక బెదరక మీ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి కొట్లాడింది బీజేపీ కార్యకర్తలే. మీ పిల్లల ఉద్యోగాల కోసం అలుపెరగని పోరాటాలు చేసింది బీజేపీ. ప్రతి జిల్లాలో నిరుద్యోగ మార్చ్ చేసింది బీజేపీ అని అన్నారు. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడింది బీజేపీ. మాపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపినా, మా కార్యకర్తలపై లాఠీలు విరిగేలా కొట్టినా భయపడకుండా మీ పిల్లలకు అండగా ఉంటూ పోరాడింది బీజేపీ. కేంద్ర మంత్రిగా ఉన్నా... మీ పిల్లలు గ్రూప్ 1 కోసం కష్టపడుతుంటే... వాళ్ల కోసం మంత్రి పదవిని లెక్క చేయకుండా అశోక్ నగర్ చౌరస్తాకు వెళ్లి అండగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చింది ఈ బీజేపీ. మరి ఇంత చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటేసిర్రు.మీకోసం కొట్లాడినోళ్లను కాదని, ఏనాడూ మిమ్ముల్ని పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తారా? ఆ పార్టీని గెలిపిస్తే ఏం జరిగింది? మీకేం న్యాయం జరిగింది? మీకోసం కొట్లాడిందెవరు? పదవుల కోసం పెదవులు మూసుకుని మీ జీవితాలను గాలికొదిలేసిందెవరు? ఆలోచించాలన్నారు.బీసీ కులగణన పేరుతో ముస్లింలను బీసీజాబితాలో చేర్చి బీసీలకు నష్టం చేస్తోంది. బీసీ జనాభాను తగ్గించే కుట్ర చేస్తోంది. రాష్ట్ర జనాభా 4 కోట్ల 30 లక్షలని అందరికీ తెలుసు... 3 కోట్ల 95 లక్షల మందికి తెలంగాణలో ఆధార్ కార్డులున్నయ్. మరి 3 కోట్ల 70 లక్షల మంది అని ప్రభుత్వం ఎట్లా చెబుతుంది? మిగిలిన 60 లక్షల మందిని ఏమైనట్లు? మాది హిందూ జాతి... గోత్రం ఉంటది. మొల దారం కట్టుకుంటాం. పూజలు చేస్తాం. మంగళహారతి పడతాం.. అట్లాంటి మా జాతిలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? పైగా నిన్న సర్క్యులర్ చూసిన. రంజాన్ భక్తులు సాయంత్రం 4 గంటలలోపు డ్యూటీ వదిలేసి వెళ్లిపోవచ్చుట. మరి అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులు ఏం పాపం చేశారు? వాళ్లకు ఎందుకు మినహాయింపు ఇవ్వరని ప్రశ్నించారు. కాంగ్రెస్ లోని హిందువులు ఏం చేస్తున్నరు. వాళ్లలో హిందూ రక్తం చచ్చిపోయిందా? చేవలేని చేతగాని దద్దమ్మల్లా మారారా? ఇదేందని అడిగితే మాపై మతతత్వ ముద్ర వేస్తారా? అయినా సరే.. బరాబర్ హిందువుల పక్షాన మేం మాట్లాడుతూనే ఉంటాం. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటాం. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడిందన్నారు.కాంగ్రెస్ మోస పూరిత విధానాలకు గుణ పాఠం చెప్పే టైం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడు మీకొచ్చింది. మీకోసం పోరాడుతూ హిందూ భావజాలమున్న బీజేపీకి మద్దతివ్వండి. మీ నిర్ణయం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోంది. మీకోసం కొట్లాడిన బీజేపీ కార్యకర్తలంతా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నరు. తెలంగాణలో ఏ వర్గమూ సంతోషంగా లేదన్నారు. ఎమ్మెల్సీ ఓట్ల కోసం మీ దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్ట నిలదీయండి.... 4 వేల నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, 5 లక్షల భరోసా కార్డు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు 2500లు...ఉద్యోగులకు 5 డీఏలు, రెండో పీఆర్సీ, ఓల్డ్ పెన్షన్ స్కీం, జీపీఎఫ్ లో దాచుకున్న పైసలు...రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ ఏమైనయని నిలదీయండని పిలుపునిచ్చారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42% అమలు చేసి చట్టబద్ధత కల్పించాలి : తీన్మార్ మల్లన్న

- తీన్మార్ మల్లన్న 'క్యూ' ఆఫీసు కు ఉస్సహామ్ తో కదలి వస్తున్న బిసిలు



హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నగరనిజం న్యూస్ ) రోజు రోజు కు తెలంగాణ రాష్ట్రం లో బిసి నినాదం బలపడుతుంది.ఇటీవల తీ న్మార్ మల్లన్న నేతృత్వం లో వరంగల్ లో జరిగిన బిసి చేతన్య బహిరంగ సభ విజయవంతం కావడం తో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో చైతన్యం ఉట్టి పడుతుంది.ఈ నేపద్యం లో తీన్మార్ మల్లన్న 'క్యూ' ఆఫీసు కు బిసిలు ఉస్సహామ్ తో కదలి వస్తున్నారు.తాజాగా మంచిర్యాల జిల్లా నుంచి వంగాల దయానంద్ గంగపుత్ర, గొల్ల కురుమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యదనబోయిన రాజన్న యాదవ్, పెద్దపల్లి రాజేందర్, వినయ్, తిరుపతి ,జయశంకర్, యాకూబ్ ,భూమయ్య నాయక్ తదితరులు తీన్మార్ మల్లన్నను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి తమ మద్దరతును తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో బీసీ నాయకులు వైద్యం భయ్యా వెంకటేశ్వర్ యాదవ్ బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీన్మార మల్లన్న మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 42% అమలు చేసి చట్టబద్ధత కల్పించాలని,?? ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బీసీలను తక్కువ జనాభా చూపించే ప్రయత్నం మానుకోండి ఇప్పుడు చేసే రీసర్వే లోనైనా పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బీసీలు దాదాపు 93% జనాభా ఉంటారు తెలంగాణలో... ఇంత జనాభా ఉండి మనం వాళ్ళను దేహి అని అడుక్కునే దుస్థితిలో కొనసాగుతున్నామని అఆవేదన వ్యక్తం చేశారు. అనుభవించాం.. ఇప్పటికైనా మేలుకుందామనీ పిలుపు నిచ్చారు.

# వ్యాపార సంస్థల అధ్యక్షుడిగా, ఒగ్గు శ్రీశైలం

- ప్రధాన కార్యదర్శిగా పులిపాటి శ్రీనివాస్



మహేశ్వరం ఫిబ్రవరి 20 (నగరనిజం)మహేశ్వరం పట్టణ వ్యాపార సంస్థల అధ్యక్షుడిగా మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన ఒగ్గు శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకు గురువారం గడికోట ప్రాంగణంలో పట్టణ వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొని సమావేశం నిర్వహించుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం ఎ సలీమ్ మహేష్, జె శివకుమార్ ఎస్ మహేందర్ ప్రధాన కార్యదర్శిగా పులిపాటి శ్రీనివాస్ (డబ్బా రాజు) జాయింట్ సెక్రటరీగా టి రామోజీ పేల మహేందర్ కాకి రాజేష్, వి ప్రసాద్ కోశాధికారిగా కాకి రాజేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార సంస్థల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. సమస్యలు ఏమున్నా అందరు కలిసి సామరస్యంగా పరిష్కరించుకొని ముందుకెళ్లాలని వారు అన్నారు.

## శ్రీ కోటేశ్వర దేవాలయ శివ స్వాములు 5వ రోజు పాదయాత్రలో భాగంగ ఉమామహేశ్వర

- అర్ధ లింగేశ్వర స్వామి దర్శనం
- శివ స్వాముల అధ్యక్షుడు ఉప్పరి భీము,
- ప్రధాన కార్యదర్శి నీలి వెంకటేష్



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 : వికారాబాద్ జిల్లా పాత తాండూర్ శ్రీ కోటేశ్వర దేవాలయ ఆశ్రమ శివ స్వాములు 5వ రోజు పాదయాత్రలో భాగంగా ఉమామహేశ్వరంలోని అర్ధ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర సాగించిన మాపై ఆ పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ఉన్నందున మా పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల అధ్యక్షుడు ఉప్పరి భీము, ప్రధాన కార్యదర్శి నీలి వెంకటేష్, జంగం నర్సింలు (భద్రేశ్వర టెంపుల్), సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర ఓబీసీ ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు నియామకం



ఖమ్మం :ఫిబ్రవరి 20,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వీరబాబు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులుగా వడ్డెర సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతూ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి సిటీ కాంగ్రెస్ ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు అలాగే బిసి ల సంక్షేమం అభివృద్ధికై అనునిత్యం పాటుపడతానని అన్నారు. ఎఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఓ బి సి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తదితర నాయకత్వాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటానికి శక్తివంచన లేకుండా తమ వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

## శ్రీశ్రీశ్రీ మల్లయ్య విగ్రహానికి విరాళం రూ 21, 116లు



నారాయణపేట, ఫిబ్రవరి 20,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని పీరేపల్ల గ్రామంలో శ్రీ శ్రీ మల్లయ్య విగ్రహం ఏర్పాటుకు రూ 21,116 లను అదే గ్రామానికి చెందిన భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ సభ్యులు జయశ్రీ వెంకట్రాములు దంపతుల గురువారం దేవాలయం కమిటీ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీరటి సాయన్న, కృష్ణ వాసు, నీరటి రాములు, గుడిసె ఆశప్ప, వడ్ల సాయిలు, మొగులప్ప,బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్ -2 ఐజిపి సత్యనారాయణ



నారాయణపేట, ఫిబ్రవరి 20, (నగర నిజం ):నారాయణపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా గురువారం రోజు మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ , జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారితో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎలిప్యాడ్ నుండి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుండి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహబూబ్నగర్ మరికల్ దేవరకద్ర నుండి వచ్చే వారికి అప్పక్పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కు రైట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మరియు నారాయణపేట మక్తల్ నుండి పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికి అప్పగిపల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కి లెఫ్ట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## తెలంగాణ అమరవీరుడికి మాజీ మంత్రి నివాళులు



మహేశ్వరం ఫిబ్రవరి 20 (నగరనిజం) తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా సమాధిపై మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలో ఉన్న యాదయ్య సమాధి దగ్గరకు గురువారం వెళ్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిపుర యాదయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు భారీగా పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

- ముఖ్య అతిథిగా లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరైయ్యారు.





(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 19. మెదక్ జిల్లా కేంద్రంలో ని పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ మరియు కోళ్ల శివ మాదిగ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఇన్చార్జి హాజరయ్యారుయస్.సి,వర్గీకరణ పై ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులపై భవిష్యత్ కార్యక్రమం గురించి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఆగస్టు 01 వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు సమాజానికి తెలిసిందే ఫిబ్రవరి 04న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు 9% కేటాయిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన విషయాన్ని నిరసిస్తూ జనాభా దామాషా ప్రకారం 11% మాదిగల కేటాయించాలని డిమాండ్ చేస్తూ అదేవిధంగా గురువారం మెదక్ జిల్లాలోని గ్రామ, మండల, స్థాయి సమస్త గతమైన నిర్మాణం చేపట్టాలని మండలాల వారిగా ఇన్చార్జులను ప్రకటిస్తూ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాసాయిపేట యాదగిరి మాదిగ ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చేట్లపల్లి యాదగిరి మాదిగ,సినియర్ నాయకులు అస్తరిగల్ల బాలరాజు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మద్దూరి కృష్ణ మాదిగ, దండు సామెల్ మాదిగ, పాతూరు రాజు మాదిగ, కొలుపుల రామస్వామి మాదిగ, సాయిలు మాదిగ, మొక్క వినోద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక పట్టుదలతో పదిలో మంచిఫలితాలు



కొల్లాపూర్ ఫిబ్రవరి 20( నగరనిజం ప్రతినిధిబ్ ఎర్రం నాగేంద్రం)త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో గురువారం పానగల్ లోని బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ.. రాబోయేటువంటి టెన్త్ క్లాస్ పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనవని, ఇక్కడ మంచి ఫలితం సాధించడం ద్వారా బావి జీవితానికి చక్కటి పునాదులు వేసుకోవచ్చు అని చెప్పడం జరిగింది. సహజంగానే విద్యార్థుల్లో ఎవరు ఎక్కువ ఎవరు తక్కువ కాదని, కష్టపడి ప్రయత్నిస్తే ఎవరైనా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని చెప్పడం జరిగింది. ప్రతివిద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, అందుకు అనుకూలంగా ప్రణాళికను రూపొందించుకొని, దాన్ని ఆచరిస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చు దాంతోపాటుగా కోరుకున్న కాలేజీలో కోరుకున్న సీటు ని కూడా పొందవచ్చు అని చెప్పడం జరిగింది. సైకాలజిస్ట్ యండమూరి వీరేంద్రనాథ్ రచించిన టాపు ర్యాంకు నూరు సూత్రాలు అనే పుస్తకాలను విద్యార్థులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ పుస్తకాన్ని చదివి అర్థం చేసుకొని ఆచరిస్తే ఖచ్చితంగా మంచి ర్యాంకు సాధించవచ్చు అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ సి.కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, పావని, శ్రీలత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి తెలుగు ప్రతిభా పరీక్ష-2025



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 20 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు తెలుగు భాషోపాధ్యా యులకు ఫిబ్రవరి 21వ తేదిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం ఆధ్వర్యంలో క్లాస్ మేట్ క్లబ్ వారి సహకారంతో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రమేశ్ కుమార్ అనుమతితో పదవతరగతి విద్యార్థులకు 21 న జిల్లా స్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్ష-2025 (తెలుగు టాలెంట్ టెస్ట్) సత్యసాయి సేవ మందిర్ ఎండబెట్ల రోడ్డు నాగర్ కర్నూల్ లో నిర్వహించబడునని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ ఉన్నత పాఠశాల ఆదర్శ ఉన్నత పాఠశాలలు మరియు అన్ని గురుకుల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ తేదీ 14.02. 2025 మండల కేంద్రంలో విజేతలుగా ప్రకటించబడిన ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయిలో ఉదయం 10:00 గం.లకు జరిగే ప్రతిభా పరీక్ష కు హాజరు పరిచి, కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరాయు.

## వికారాబాద్‌లో 34 సబ్ జూనియర్ అంతర్ రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలు

- క్రీడా పోటీలను ప్రారంభించిన శాసనసభాపతి
- కబడ్డీ ఆట శరీరానికి మంచి వ్యాయామం
- క్రీడలతో శారీరక మానసిక శక్తి సామర్థ్యం పెరుగుతాయి
- ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తా
- తెలంగాణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్









వికారాబాద్ జిల్లా ప్రతిని ఫిబ్రవరి 20 నగర నిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణం సాకేత్ నగర్ లోని గౌలికర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల, బాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలను ఈరోజు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్.పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, కోచ్ లు, యువతి, యువకులు.

- **ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు**

**మాట్లాడుతూ....**

యువకులకు, విద్యార్థులకు విద్యతో పాటుగా ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యం కోసం రోజులో కొంత సమయాన్ని క్రీడలు, వ్యాయామం కోసం కేటాయించాలి.క్రీడలతో శారీరకంగా, మానసికంగా శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. కలిసి ఆడడం వలన క్రీడాకారులలో నాయకత్వ లక్షణాలు వస్తాయి.కబడ్డీ మన దేశ జాతీయ క్రీడ, పూర్వకాలం నుండి ఇది గ్రామీణ క్రీడ. కబడ్డీ ఆటకు, ఆటగాళ్లకు ఎప్పుడూ ఆదరణ లభిస్తుంది.కబడ్డీ ఆటతో శరీరానికి మంచి వ్యాయామం అవుతుంది. కబడ్డీ క్రీడాకారులు ఆరోగ్యంగా ఉంటారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులను నేను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తాను.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణాలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యునివర్సిటీని ఏర్పాటు చేశారు.మీరు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, దేశ స్థాయితో పాటుగా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి వికారాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను.విజయం సాదించడానికి ప్రతి క్రీడాకారుడు పోరాడాలి. కానీ ఆటలో గెలుపు ఓటమిలు సహజం, రెండింటిని సమానంగా తీసుకోవాలి.వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇండోర్, ఔట్ డోర్ స్టేడియాల నిర్మాణానికి అయిదు ఎకరాలు కేటాయింపు జరిగింది, నిర్మాణానికి అవసరమైన ఏడు కోట్ల రూపాయలను ప్రభుత్వం తరుపున మంజూరుకు కృషి చేస్తాను.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ళలో క్రీడలను ప్రోత్సాహించక నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక క్రీడలకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. ఈ మద్య కాలంలో సీఎం కప్ పేరుతో ప్రతి గ్రామంలో, పట్టణంలో క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుంది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఎంపీడీఓ



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 ( నగరనిజం ) : మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ, గున్ గల్, చౌదర్పల్లి గ్రామాన్ని ఆయన అకస్మికంగా సందర్శించి, గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం నర్సరీలో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... వేసవిలో మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజూ నీరు పోయాలని అన్నారు. మొక్కలు ఏపుగా పెరిగేలా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు మొక్కలకు నీరు పట్టాలని అన్నారు. గ్రామంలో వేసవి దృష్ట్యా నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులున్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ జాతీయ స్థాయిలో పరీక్షల్లో సత్తాచాటిన తాండూర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన
- శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 ::::క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో జాతీయస్థాయిలో సత్తాచాటిన తాండూరు పట్టణంలోని పాత కుంటలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను గురువారం రోజు తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల నుండి 34 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే క్యాట్ పరీక్షలలో ఎంపిక కావడం చాలా సంతోషించదగిన విషయమని, ఇలాగే కష్టపడి చదివితల్లిదండ్రులకు, పుట్టిన నేలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని, చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలపై కూడా దృష్టి సారించాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే క్యాట్ ఒలంపియాడ్ జాతీయస్థాయి పోటీ పరీక్షల్లోఈ సంవత్సరంశ్రీ చైతన్య విద్యార్థులు 34 మంది ఎంపిక కావడం విశేషం. ఇందులో మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో పరీక్షలు నిర్వహించగా మ్యాథ్స్ నందు 11మంది, ఫిజిక్స్, కెమిస్ట్రీ లలో 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలిపారు .విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజి ఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ స్టేట్కో-ఆర్డినేటర్ సురేష్, జోనల్ కో-ఆర్డినేటర్లు వీరస్వామి, తులసి, ఆఫ్రిన్, భాగ్యశ్రీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్ నరసింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, ఏవో మురళీ మనోహర్ రెడ్డి, రమేష్, సాయి ప్రసాద్ రెడ్డి, సంజీవ్, గోపాల్, షబ్బీర్, విజయ భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ పల్లిలో గేదపై చిరుత పులి దాడి

- గేద మృతి 40 వేల ఆస్తి నష్టం
- ఫారెస్ట్ ఆఫీసర్ పద్మారావు



నారాయణపేట,ఫిబ్రవరి 20 (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని హనుమాన్ పల్లి గ్రామంలో చిరుత పులి దాడిలో గేదె మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. హనుమన్ పల్లి గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధన్వాడ మండల పరిధిలోని రైతు వెంకట్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద గేదె ఉండగా చిరుత పులి దాడిలో గేదె మృతి చెందిందని వెంకట్ రెడ్డి ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫారెస్ట్ ఆఫీసర్ పద్మారావు పరిశీలించడం జరిగింది. నష్టపరిహారం పై ప్రభుత్వ అధికారుల దృష్టికి విన్నవించడం జరుగుతుందన్నారు.

# నార్సింగి పరిధిలో బీభత్సం సృష్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, సిమెంట్ వ్యాన్

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన బస్సు, సిమెంట్ వ్యాన్
- రాజు యాదవ్ సహా ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు
- బస్సు డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపినట్లు గుర్తించిన పోలీసులు
- ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసిన పోలీసులు
- హైదర్ షాకోట్, కిస్మత్ పూర్ ప్రాంతాల్లో ప్రమాదాలు







రాజేంద్రనగర్, ఫిబ్రవరి 20(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ జోన్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో గురువారం నాడు ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు తోపాటు సిమెంటు వ్యాన్ బీభత్సం సృష్టించాయి. మితిమీరిన వేగంతో దూసుకొచ్చి ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. తాగిన మైకంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును నడిపిన డ్రైవర్ ప్రమాదానికి కారకుడు కాగా, మరో ప్రమాదంలో సిమెంట్ వ్యాన్ నడిపిన డ్రైవర్ అదుపుతప్పిన వేగంతో వాహనాన్ని నడపడంతో ఈ ప్రమాదాలు జరిగినట్లుగా నార్సింగి పోలీసులు గుర్తించారు.గురువారం నాడు జరిగిన ఈ రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు... వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం ఈ ప్రమాదాలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే....గురువారం నాడు నార్సింగి పరిధిలోనిహైదర్ షాకోట్ వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. తాగిన మైకంలో బస్సును నడిపిన డ్రైవర్... ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడమే కాకుండా కరెంటు పోల్, డివైడర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న రాజు యాదవ్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ టిప్పు ఖాన్ బ్రిడ్జి వద్ద గురువారం నాడు చోటుచేసుకుంది. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజు యాదవ్ అనే యువకుడు తన హొండా షైన్ ద్విచక్ర వాహనం (నంబర్ టీఎస్ 13, ఈఎన్ 2548) పై మొయినాబాద్ మండలం లోని అజీజ్ నగర్ నుండి లంగర్ హౌస్ వైపు బయలుదేరాడు. అయితే కిస్మత్ పూర్ పరిధిలోని టిప్పు ఖాన్ బ్రిడ్జి వద్దకు రాగానే అదుపుతప్పిన వేగంతో దూసుకొచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (నంబర్ టీఎస్ 07, యూజే 1661) ద్విచక్ర వాహనం తో పాటు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టుకుంటూ డివైడర్ ను ఢీ కొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న రాజు యాదవ్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం నేపథ్యంలో టిప్పు ఖాన్ వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో స్థానికులు నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.... ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రాజు యాదవ్ ను చికిత్స నిమిత్త ఓ ప్రైవేట్ ఆస్పత్రిక తరలించారు. మరోవైపు ప్రమాదానికి కారకుడైన బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని బ్రీత్ ఎనలైజర్ తో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించగా 109 పాయింట్లు వచ్చినట్లు నార్సింగి పోలీసులు ప్రకటించారు. ప్రమాదానికి డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం, మితిమీరిన వేగంతో బస్సును నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు ప్రకటించారు.

**• మరో ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు.....**

ఇదిలా ఉండగా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ వద్ద ఓ సిమెంట్ వ్యాన్ బీభత్సం సృష్టించింది. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన సిమెంట్ వ్యాన్... ఎదురుగా వెళ్తున్న బైకులు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు రంగం లోకి దిగిన నార్సింగి పోలీసులు.... ప్రమాదానికి కారకుడైన సిమెంట్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ హరి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణకు సిద్ధం




సంస్థాన్నారాయణపురం/ నగరనిజం : యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం, జనగాం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి (1993-94 బ్యాచ్) చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఫిబ్రవరి 23, ఆదివారం నాడు ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు, అప్పుడు బోధన చేసిన గురువులు కూడా హాజరవనున్నారని నిర్వాహకులు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, తమ గురువుల ఆశీస్సులు పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఈ సమావేశం అందరికీ చిరస్మరణీయంగా నిలిచేలా నిర్వహణ జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలి
- ఫార్మాలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి
- ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రను మానుకోవాలి
- 25 న జరగనున్న సెమినార్ ను జయప్రదం చేయండి
- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి
- ఇబ్రహీంపట్నంలో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 ( నగరనిజం ) : రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... మదర్ డైరీలో రూ.32 కోట్ల రూపాయలు అప్పుల్లో ఉందని మొత్తం జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయించామని తెలిపారు. మదర్ డైరీ ఆస్తుల నమ్మటం ద్వారా ఈ అప్పులని తీర్చాలని చెప్పని తీర్మానం పెట్టడం సరైంది కాదన్నారు. రైతులకు ఇవ్వాల్సినటువంటి లీటర్ ధర తగ్గించడం అనేటువంటిది తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నష్టాల్లో కూరుకుపోయినటువంటి దాన్ని ఒక సమగ్రమైన విచారణ జరిపి ఎందుకు నష్టాల్లో కూరుకుపోయిందో ఏ కారణం చేతనేటువంటి దాన్ని దీని సమగ్రమైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫార్మా రైతులకు అన్ని రకాలుగా హక్కులు కల్పించి రైతుబంధు వచ్చేటటువంటి విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఈనెల 25న రాగన్నగూడలోని ఎబీఆర్ కన్వేన్షన్ హాల్ లో జరగబోయేటువంటి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే సెమినార్ లో రైతులందరూ పాల్గొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు చట్టాలను రద్దు చేస్తూ రాతపూర్వకంగా ఇచ్చినటువంటి హామీని అమలు జరపడానికి కోసం సిద్ధంగా లేదన్నారు. ఈ హామీలు అమలు జరపడానికి వీలుగా రేపు రాబోయేటువంటి కాలంలో అన్ని ప్రజా సంఘాలతో కలిపి పెద్ద పోరాటాన్ని నడపాలని అన్నారు. అదే రకంగా కార్మికుల యొక్క నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. అదే రకంగా ఉపాధి హామీ అనేటువంటిది ఒక రకంగా పేద ప్రజలకు ఒక ఉపాధి కల్పించేటువంటి ముఖ్యమైన పథకాన్ని కూడా దీని నిర్లక్ష్యం చేసి వెనుక నెట్టాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మనది వ్యవసాయక దేశం నూటికి 70 శాతం మంది వ్యవసాయ మీద ఆధారపడి బతుకుతున్నటువంటి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడానికి ప్రభుత్వం కుట్రజేస్తుందన్నారు. కచ్చితంగా దీనికి వ్యతిరేకంగా రాబోయేటువంటి కాలంలో అన్ని ప్రజా సంఘాలతోటి కలిసి ఒక ఉద్యమాన్ని తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం భావిస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు సిహెచ్ ముసలయ్య, నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఐలయ్య, కానుగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి అన్ని మోసపూరిత హామీలే

- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి
- బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కసరమోని మహేందర్ యాదవ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (నగరనిజం) : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కసరమోని మహేందర్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్ని పూర్తిగా మోసపూరిత హామీలేనని ఆరోపించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కనీసం ప్రభుత్వం ఏడాదిలో ప్రజల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పథకాల, ధరఖాస్తులు పేరుతో హడావుడి చేయడం తప్ప 14 నెలల కాలంలో వారు చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. గత 14 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే దివాలా తీసిందని ఆరోపించారు. రైతు భరోసా నిలిచి పోయిందన్నారు. కాంగ్రెస్ మోసాలను అడుగడుగునా ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యదిక సీట్లు బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలని, అందుకు కార్యకర్తలు నడుంబిగించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరాలని, అందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పార్టీ టికెట్ కేటాయించిన వ్యక్తి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ మీట్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 ( నగరనిజం ) : సిద్దార్థ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఇబ్రహీంపట్నం కళాశాల నందు వైభవంగా నేషనల్ లెవెల్ ఆఫ్ స్పోర్ట్స్ మీట్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల నుంచి విద్యార్థులు స్పోర్ట్స్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేఖర్ బాబు మాట్లాడుతూ... కళాశాలలో జరిగే క్రీడా సమ్మేళనం అందరికీ ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని అందించనుందని అన్నారు. క్రీడలు మన జీవితంలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయన్నారు. ఇవి శారీరక ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, టీంవర్క్, సహనశీలత, విజయం-ఓటములను సమానంగా స్వీకరించగల సామర్థ్యం ఇవన్నీ క్రీడల ద్వారా మనం నేర్చుకోవచ్చున్నారు. క్రీడలను చదువులో సగభాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్, హెచ్ఓడీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సతీష్, డాక్టర్ కృష్ణ అర్జునరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# మంత్రి కొండా సురేఖకు ఘనంగ స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడి గ్రామం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కన్హా శాంతివనంకు గురువారం విచ్చేసిన తెలంగాణ మంత్రి వర్యులు కొండా సురేఖ కు చేగూర్ చౌరస్తాలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ గ్రామ మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్, మాజీ వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, మల్లపురం యాదయ్య, పబ్బే రవితేజ, ఎల్ రవి గౌడ్, యుసోఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల శ్రీశైలం, ఎం రాజు గౌడ్, ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం అంజన్ గౌడ్, వెంకట్ చారి, రాజశేఖర్, ఆర్టీసీ కృష్ణ, ఏం నిరంజన్ గౌడ్, నరేందర్, మంగళ శ్రీను, రాజశేఖర్, లాటు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి







షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 నగర నిజం : కేశంపేట గ్రామ పరిధిలోగల శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కొలువైయున్న శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా కేశంపేట లో అంతరాష్ట్రస్థాయి ఒంగోలుజాతి ఎద్దుబలప్రదర్శన మరియు బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఒంగోలు జాతి ఎద్దు బల ప్రదర్శన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిధి గా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై పూజలు చేసి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జగదీశ గౌడ్, మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి, తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, యూత్ ప్రెసిడెంట్ మురళి, నక్క రాఘవేందర్, అనిమోని శ్రీశైలం, పోషమోని గణేష్, బైకని శేఖర్, మూడవత్ శంకర్ తలసాని ప్రవీణ్ రెడ్డి నక్క చింటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ కూతురు బంటూరం కీర్తన జన్మదిన వేడుకలు













షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ బంటారం మానస బాల్రాజ్ గౌడ్ కూతురు బంటారం కీర్తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన నాయనమ్మ బంటారం వసంత, బాలగోని పావని వికాస్ గౌడ్, శ్రావణి, సన్నీ గౌడ్, సమక్షంలో బంటారం కీర్తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మరియు బంటారం ప్రియాంక శ్రీకాంత్ గౌడ్, మాదారం శిరీష పరంధాములు గౌడ్, మాదారం నివేదిత గణేష్ గౌడ్, యు మనీషా

సాయి కిరణ్ గౌడ్, మరియు చంద్ర మహేష్ గౌడ్, ఉమేష్ గౌడ్, కౌశిక్, చేతన్ గౌడ్, బంటారం యశ్వంత్ గౌడ్, బాలగోని జున్ను, నీవి, యు అబ్బాస్, మాదారం ఫ్యామిలీ బంటారం కీర్తన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





# తిరుపతి వెంకన్నను దర్శించుకున్న మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 20 ఫిబ్రవరి నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకుని కొత్తూరు లావణ్య దేవేందర్ యాదవ్ కోరారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE